మనం

గోదావరి జిల్లాలు

శుక్రవారం | 6 | ఏప్రిల్ | 2018 | పేజీలు : 8




# ఒత్తిడిని అధిగమిస్తేనే విజయాలు

- జె.ఎన్.టి.యు రెక్టార్ ప్రొ. కె పూర్ణానందం
- జె.ఎన్.టి.యులో ఐఎస్‌టి వార్షికోత్సవవేడుకలు





కాకినాడ, ఏప్రిల్ 5, మనంన్యూస్: ప్రాపంచికి విషయాలను తెలుసుకున్నట్లు అయితే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సునాయసంగా ఎదుర్కొవచ్చునని, విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తే విజయాలు సొంతం చేసుకోవచ్చునని జె.ఎన్.టి.యు రెక్టార్ ప్రొ.కె పూర్ణానందం అన్నారు. జె.ఎన్.టి.యులో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎస్‌టి విభాగాన్ని యూనివర్శటీ మొట్టమొదట ఉపకులపతి ప్రొ. అల్లం అప్పారావు ప్రారంభించారని తెలిపారు. రెండవ కులపతి తులసీరాందాస్ శాశ్వత భవనాలు, ప్రయోగశాలలు నిర్మించడానికి కృషిచేసారని, దిగ్విజయంగా కోర్సులను నడిపేందుకు చేయూతనిచ్చారని అన్నారు. ప్రస్తుత ఉపకులపతి వి.ఎస్.ఎస్.కుమార్ ఐఎస్‌టి విభాగాల ఉన్నతికై నిధులను సమకూర్చి ఎక్కవ మంది విద్యార్థులు చేరేలా ప్రయత్నిస్తున్నారని చెప్పారు. వార్షికోత్సవ వేడుకులలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతంర వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఒత్తిడిని అధిగమిస్తేనే విజయాలు

జె.ఎన్.టి.యు రెక్టార్ ప్రొ. కె పూర్ణానందం

# జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

- జె.ఎన్.టి.యు.కెలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు




కాకినాడ, ఏప్రిల్ 5, మనంన్యూస్: వక్తగా, రాజకీయ నాయకునిగా, సంఘ సేవకునిగా, వివిధ శాఖల మంత్రిగా పదవులను అలంకరించి వాటికి వన్నెతెచ్చిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని జె.ఎన్.టి.యు.కె రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం అన్నారు. జె.ఎన్.టి.యు.కె ప్రాంగణంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకుల సందరర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయి శాఖా మంత్రిగా సేవలందించిన సమయంలో హరిత విప్లవం, భూ సంస్కరణలు చేపట్టి రైతులకు దున్నుగా నిలిచారన్నారు. నీటి సరఫరాపై పన్ను విధిస్తే రైతులకోసం జగ్జీవన్‌రామ్ పోరాటం చేసి పన్నును నిషేధించాలా చేశారన్నారు. జగ్జీవన్‌రామ్ దేశభక్తి, సేవతత్పరత, రాజకీయ చతురత కీర్తించదగినదని ప్రస్తుత తరాలకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు, అధ్యాపకులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.